# బలహీన వర్గాల బిడ్డగా మరోసారి ఆశీర్వదించాలి



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

- నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించా
- డబ్బుతో గాక ప్రజాబలంతో ఎదుర్కొనేందుకు ఉత్తమ్ సిద్ధమా?
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడటౌన్, నవంబర్ 28 : ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కోదాడ నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించానని, ప్రజలు తమ అమూల్యమైన ఓటు మరోసారి తనకు వేసి ఆశీర్వదించాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 18ఏండ్లుగా అనేక సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ గెలిచినా, ఓడినా ప్రజాసేవే లక్ష్యంగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా తాను దీర్ఘకాలికంగా ఉన్న సమస్య అయిన 33కేవీ విద్యుత్ లైన్‌తో పాటు నియోజకవర్గంలో సాగు, తాగునీరు వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పదేండ్లుగా ప్రజలకు దూరంగా ఉంటూ ఎన్నికలప్పుడే వచ్చి డబ్బు వెదజల్లి గెలవాలని చూస్తున్నారన్నారు. వీటన్నింటిని గమనించి నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకుని న్యాయం, ధర్మం వైపు నిలబడాలని కోరారు. డబ్బుతో గాక ప్రజాబలంతో ఎదుర్కొనేందుకు సిద్ధమేనా అని ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి, చందర్‌రావు మాదిరి అక్రమంగా సంపాదించిన ఆస్తులు తనకు లేవని నిరంతరం అందుబాటులో ఉండి మీకు సేవ చేసే బలహీన వర్గాల బిడ్డగా తనను మరోమారు ఆశీర్వదించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.

## జ్యోతిరావు పూలేకు నివాళి

కోదాడ టౌన్, నవంబర్ 28 : సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు యువత కృషి చేయాలని పలువురు పట్టణ ప్రముఖులు కోరారు. పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పేరిక హాస్టల్‌లో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంతమొందించేందుకు విద్యే ఏకైక మార్గమని నమ్మిన మహనీయుడు పూలే అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల విద్య కోసం జీవితాన్ని త్యాగం చేశారన్నారు. కార్యక్రమంలో బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్దన్, కట్టెబోయిన శ్రీనివాస్, రామినేని సత్యనారాయణ, బుడిగం కిరణ్, వేణు, రామకృష్ణ, శంకర్, గోపి, సురేశ్ పాల్గొన్నారు.

## దేవాలయంలో అన్నదానం

కోదాడటౌన్, నవంబర్ 28 : పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే స్వామికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతల సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకురి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు పాల్గొన్నారు.

## సమన్వయంతో ఎన్నికలను విజయవంతం చేయాలి

- హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, హాజరైన సిబ్బంది

నేరేడుచర్ల, నవంబర్ 28 : అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికను విజయవతం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి కోరారు. హుజూర్‌నగర్ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల సిబ్బంది సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని 7మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో 2,47,592 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో పురుషులు–1,20,684, మహిళలు–1,26,890 ఉన్నట్లు తెలిపారు. వీరు ఓటు హక్కను వినియోగించుకునేందుకు 308 పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీరిలో సెక్టోరియల్ అధికారులు 31మందికి కాగా వీరిలో 29 మంది విధులు నిర్వహిస్తారని, మరో ఇద్దరు రిజర్వుడ్‌లో ఉంచినట్లు తెలిపారు. మొత్తం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 91, వెబ్‌కాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాలు 172, పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రదేశాలు 177ఉన్నట్లు పేర్కొన్నారు. స్పెషల్ స్క్వాడ్–3, ఫ్లయింగ్ స్క్వాడ్–3, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్–9, వ్యయ పరిశీలకుల టీం–1, వీడియో రికార్డింగ్ టీములు–2 నియమించినట్లు తెలిపారు. బ్యాలెట్ యూనిట్స్ –770, కంట్రోల్ యూనిట్స్ –385, వీవీ ప్యాట్స్ 431 ఉన్నట్లు తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సుంకర అజయ్‌కుమార్

# బీఆర్ఎస్‌లో చేరికలు

మునగాల, నవంబర్ 28 : మండలంలోని విజయరాఘవాపురానికి చెందిన పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సుంకర అజయ్‌కమార్ సమక్షంలో మంగళవారం గులాబీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మోచర్ల నర్సింహారావు, రేబల్లె సైదులు, పస్తం రామయ్య, తొరపాటి మహేశ్, రెబెల్లె లింగయ్యతో పాటు పలువురు ఉన్నారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రెబెల్లె యశోదారమేశ్, ఉప సర్పంచ్ గుండు లింగారావు, గోదేశి కోటయ్య, సోమపంగు సైదులు, శ్రీకాంత్, దొంగరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ జిల్లా నాయకుడు ఖలీల్ అహ్మద్

## 'బీఆర్ఎస్‌తోనే ముస్లింల జీవితాల్లో వెలుగులు'

నడిగూడెం, నవంబర్ 28 : బీఆర్ఎస్‌తోనే ముస్లిం జీవితాల్లో వెలుగులు నిండాయని ఆ పార్టీ మైనార్టీ నాయకుడు ఖలీల్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మైనార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ముస్లింలలో అల్లర్లు సృష్టించి వారి మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే ఇమామ్, మౌజమ్‌లకు జీతభత్యాలు ఇచ్చి ఆదుకుందన్నారు. ముస్లింలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసింది సీఎం కేసీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య సహకారంతో మదర్సా, ఈద్గా, కబరస్తాన్‌లను అభివృద్ధి చేశారన్నారు. గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంక్‌గానే చూశాయని విమర్శించారు. ముస్లింలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మౌలానా, జలీల్, రఫీ, గౌస్, గౌస్‌మియా, జానిమియా పాల్గొన్నారు.

# గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం


మోతె, నవంబర్ 28 : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండలంలోని తుమ్మలపల్లిలో మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వాసంశెట్టి రమేశ్, శ్రీనివాస్‌నాయుడు, సత్యనారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నడిగూడెం : బీఆర్ఎస్‌కు ఓటేసి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు కోరారు. మండలంలోని శ్రీరంగాపురంలో మంగళవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులలో దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. నియోజకవర్గంలోనే నడిగూడెం మండలం నుంచి మల్లన్నకు అత్యధిక మెజార్టీ తెచ్చేలా కార్యకర్తలు పని చేయాలని కోరారు. అదేవిధంగా నడిగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, అనంతుల మహేశ్, ఖలీల్ అహ్మద్, దున్నా సుధాకర్, బోనగిరి ఉపేందర్, మేకల గంగరాజు, కాసాని సతీశ్, కన్నెబోయిన మురళి, దాసరి శ్రీను, బొల్లం శ్రీను, జలీల్, రఫీ, రవి పాల్గొన్నారు.

మునగాల : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని తాడువాయి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, సర్పంచ్ లోడంగి సంజీవ్, రణబోతు వెంకట్‌రెడ్డి, గట్టు ఉపేందర్ పాల్గొన్నారు.



నడిగూడెం : శ్రీరంగాపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు



మునగాల : తాడువాయిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



మోతె : తుమ్మలపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు